తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

Published from Nalgonda, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Tadepalligudem, Srikakulam

30-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 332 పేజీలు: 8+16 వెల: 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

యమునలో మన్మోహన్ అస్థికల నిమజ్జనం
మహాకుంభ్ ఒక ఐక్యతామేళా: పిఎం
5

## ఎయిర్‌పోర్టులో పేలిపోయిన విమానం

### ద.కొరియాలో లాండ్ అయ్యే ముందు దుర్ఘటన

**తీవ్రగాయాలతో బయటపడిన ఇద్దరు**

# 179 మంది బూడిద



**సియోల్, డిసెంబర్ 29:** దక్షిణ కొరియాలో ముయూన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదానికి కారణం ల్యాండింగ్ గేర్ వైఫల్యమే అని ప్రాథమికంగా తెలుస్తోంది. థాయ్ రాజధాని బ్యాంకాక్ నుండి బయల్దేరిన ది జేజు ఎయిర్ ఫ్లైట్‌కు చెందిన బోయింగ్ విమానం ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. రక్షణ గోడను ఢీకొని మంటల్లో చిక్కుకుని పేలిపోయింది. విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన >>2

## వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా

# కోనేరు హంపి

### తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత

వెనుకబడిన హారిక, అర్జున్

తెలుగు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అద్భుతమైన ఘనత సాధించింది. ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ర్యాపిడ్ ఛాంపియన్‌గా కోనేరు హంపి నిలిచింది. టోర్నీలో 8.5 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లి విజయం సాధించింది.



ఆటలో

# 'రైతు భరోసా' తథ్యం



ఆదివారం సబ్‌కమిటీ భేటీలో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, తుమ్మల

### సబ్ కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్క

### మరోసారి సమావేశం కానున్న కమిటీ

**ఎన్ని ఇబ్బందులున్నా పెట్టుబడి సాయం ఇచ్చి తీరుతాం**

**భేటీలో పాల్గొన్న మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబు, పొంగులేటి**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు భరోసా సబ్ కమిటీ ఛైర్మన్ మల్లుభట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎన్ని సమస్యలు, అవరోధాలు, ఇబ్బందులు ఎదురైనప్పటికీ రైతు భరోసాపై ఇచ్చిన హామీ మేరకు అమలు చేసి తీరుతామని, ఇందులో ఎవరికి ఎటువంటి అనుమానం అవసరం లేదని తేల్చిచెప్పారు. హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఆదివారం కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ విక్రమార్కతో పాటు, సభ్యులు తుమ్మల నాగేశ్వరావు, డి శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిపాటు శ్రమించినా అనుకోని ప్రకృతి విపత్తులతో పండిన పంట చేతికి వస్తుందో, రాదో అనేభయాలు నిత్యం రైతులను వెంటాడుతున్నాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అనితెలిపారు. అందుకే పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి రైతుల పక్షాన చెల్లిస్తుందని వివరించారు. పంటలకే కాకుండా రైతు కుటుంబానికి >>2

## జనవరి 1 నుంచి 'భూ భారతి'

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌కు ఈనెల 31తో కాలం చెల్లిపోయింది. ఇప్పటి వరకు ధరణి పోర్టల్ నిర్వాహణను టెర్రాసిస్ చూస్తోంది. గడువు కూడా ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ క్రమంలో ధరణి పోర్టల్‌కు కాలం చెల్లిపోనుంది. కొత్త ఏడాది నుంచి భూ భారతి పోర్టల్ అమల్లోకి రానుంది. భూభారతి పోర్టల్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) పూర్తి స్థాయిలో నిర్వహించనుంది. సంక్రాంతి నుంచి భూ భారతి పోర్టల్ అందుబాటులోకి >>2



అసెంబ్లీ భేటీ ఏర్పాట్లను ఆదివారం పరిశీలిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్‌బాబు

# నేడు అసెంబ్లీ ప్రత్యేక భేటీ

### మన్మోహన్‌కు నివాళులర్పించనున్న సభ్యులు

**ఏర్పాట్లు పరిశీలించిన స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధరబాబు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు29:** సోమవారం తెలంగాణ శాసనసభ సమావేశాలు మరోసారి ప్రారంభం కానున్నాయి. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌కు శాసనసభ ఘనంగా నివాళులర్పించడం కోసం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఆదివారం అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు వెంట రాగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుశాసనసభ సమావేశాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్పీకర్ ప్రసాద్‌కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకరించాలని, సభ్యులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో లాగానే ఈ సమావేశాలు >>2

## పెరగనున్న చలి తీవ్రత

### వచ్చేవారం 15° కనిష్టానికి ఉష్ణోగ్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు29:** తెలంగాణలో రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగనుంది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆ వివరాలను విడుదల చేసింది. నైరుతి రుతుపవనాల కారణం



గా గత వారం రోజులు రాష్ట్రంలో మేఘాలు కమ్ముకున్నాయని. ప్రస్తుతం మేఘాలు తక్కువగానే ఉన్నాయని పేర్కొంది. దీంతో చలి తీవ్రత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.కొన్ని ప్రాంతాల్లో పొగ మంచు ఎక్కువగా ఉంటుందని తెలిపిం ది. పగలు కాస్త ఎండగా ఉన్నప్పటికీ రాత్రి చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావ రణ శాఖ స్పష్టం >>2



ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని కన్హా శాంతివనాన్ని సందర్శించిన సిఎం రేవంత్ -3లో

## 'సంక్షేమం'లో ప్రక్షాళన

**గురుకులాలు, హాస్టళ్లపై దృష్టి.. కీలక మార్పులు చేస్తున్న సర్కార్**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** సంక్షేమ గురుకులాలు, హాస్టళ్ల వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర సర్కార్ అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని పలు గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగడం వల్ల సకాలంలో ఓనర్లకు బిల్లులు చెల్లించక, ఆ బిల్డింగుల ఓనర్లు భవనాలకు తాళాలు వేసి వెళ్లిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 216 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 327 బీసీ గురుకులాలు ఉంటే, 21 గురుకులాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన 306 గురుకులాలకు సొంత భవనాలు లేవు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలదీ ఇదే పరిస్థితి. దీనికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం విశాలమైన క్రీడా మైదానాలు ఉండేలా 250 స్కూల్స్ ను, 25 ఎకరాల స్థలంలో 150 నుంచి 200 ఖర్చుతో ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారంచుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం గురుకులాల బాట పట్టింది. విద్యార్థుల >>2

## ఆ విద్యార్థుల భవిష్యత్తు

# అగమ్యగోచరం!

### 240 మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీలకు అనుమతి ఇవ్వని ఇంటర్ బోర్డు


**కొద్ది రోజుల్లో ముగియనున్న పరీక్ష ఫీజు గడువు**

**ఇప్పటికే వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల**

**ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు**



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 240 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న సుమారు లక్ష మంది విద్యార్థుల భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారనుంది. మిక్స్‌డ్ అక్యూపెన్సీలో కొనసాగుతున్న 240 ప్రైవేటు జూనియర్ కాలేజీలకి ఇంటర్‌బోర్డు ఇప్పటి వరకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపునుఇవ్వలేదు.దీంతో ఆయా కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు మార్చిలో జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరవుతారా? లేదా? అనే ఆందోళనలో ఉన్నారు. లక్షలాది ఫీజులు చెల్లించిన విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఇదే టెన్షన్‌తో ఉన్నారు. ఇప్పటికే ఇంటర్ బోర్డు వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుకి సంబంధించిన గడువు కాస్త ముగిసింది. అపరాధ రుసుంతో సైతం కొద్ది రోజుల్లో (జనవరి 2) ముగియనుంది. వీటితోపాటు ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షలను మార్చి 5 నుంచి 25 వరకు నిర్వహించడానికి షెడ్యూల్‌ను సైతం విడుదల >>2



## అల్లు అర్జున్ ఫ్యాన్స్‌పై చర్యలు తీసుకోండి

### పోలీసులకు ఒయు జెఎసి ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన ఓయూ జేఏసీ నేతలు ఓయూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమను చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదిరింపు కాల్స్ చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు బెదిరింపు కాల్స్ మళ్లీ చేస్తే 30 వేల మందితో అల్లు అర్జున్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇంటిపై దాడి చేసినందుకు అల్లు అర్జున్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలని గత కొన్ని రోజులుగా బెదరింపు కాల్స్ వస్తున్నాయని, తమను చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు ఆర్మీ, అల్లు అర్జున్ ఫ్యాన్స్ పేరుతో వందల కాల్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తన అనుచరులు, ఫ్యాన్స్ నుంచి ఫోన్ కాల్స్ రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అల్లు అర్జున్‌ది అని, లేదంటే వేల మందితో మరోసారి ముట్టడిస్తామని హెచ్చరించారు.

## అప్పుల బాధతో హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

### చికిత్స పొందుతున్న భార్య, పిల్లలు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అప్పులబాధతో సిరిసిల్ల 17వ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బండారి బాలకృష్ణ, భార్య, ఇద్దరు పిల్లలుసహా పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాళ్లకుంటకాలనీలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. బండారి బాల కృష్ణ(34) రాజన్నసిరిసిల్ల జిల్లాలో 17వ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతిరోజు విధులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేవారని తెలిపారు. ఈ క్రమంలో అప్పుల బాధ భరించలేక తనతోపాటు భార్య మానస(30), కుమారుడు యశ్వం త్(11), కూతురు అశ్విత్(9)లకు పురుగులమందు కలిపి ఇచ్చినట్లు తెలిపారు. తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో మెలుకువవచ్చి చూసిన బాలకృష్ణ.. ఎవరూ చనిపోలేదని గమనించి ఇంట్లో చీర తీసుకొని పక్క గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలి పారు. భార్య, పిల్లలను చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మానస, యశ్వంత్, అశ్విత్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. భార్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కల సాకారమవుతోన్న రైజింగ్ తెలంగాణ

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** ప్రజా ప్రభుత్వ సంకల్పం. 'రైజింగ్ తెలంగాణ' కల సాకారం అవుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) సాధనలో.. రాష్ట్రం గర్వించదగ్గ వృద్ధిని సాధించిందని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నెల నుండే... దావోస్, అమెరికా, దక్షిణ కొరియా లాంటి దేశాల్లో పర్యటించి.. పెట్టుబడుల సాధన కోసం చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు.

2023 ఏప్రిల్ సెప్టెంబర్‌తో పోల్చితే.. 2024 ఏప్రిల్ సెప్టెంబర్.. అర్ధ సంవత్సరంలో అద్భుత లక్ష్యాలను సాధించామని పేర్కొన్నారు. రూ.12,864 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల సాధనతో 33 శాతం వృద్ధిని నమోదు చేశామని తెలిపారు.

రాష్ట్రంలో.. యువత ఉపాధి ఉద్యోగ కల్పనకు ప్రజా ప్రభుత్వం బలమైన సంకల్పంతో పని చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. ఈ పురోగతి సాధనలో సహకరిస్తున్న .. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని ప్రకటించారు.

## అనుమతిలేని పార్టీపై కేసు నమోదు

### ఫాంహౌస్‌లో డాన్సులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అనుమతి లేకుండా మద్యం తాగుతూ శబ్దాలతో న్యూసెన్స్ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ కొత్తగూడెంలోని భవానీ ఫాంహౌస్‌లో పెద్దశబ్దాలతో మద్యం తాగుతూ సౌండ్ సిస్టమ్ పెట్టి డాన్సు చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని తనిఖీలు జరిపారు. అనుమతి లేకుండా మద్యం తెచ్చుకొని ఫాంహౌస్‌లో పార్టీ చేసుకోవడంతో విచారణ జరిపి కేసు నమోదు చేశారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని పార్టీ నిర్వహిస్తున్న వికాస్, మేనేజర్ బింగి శ్రీశైలం, ఫాంహౌస్ యాజమాని మహేశ్‌లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

# తెలంగాణ పోలీసు శాఖలో వరుస ఆత్మహత్యలు

### నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఎస్ఐలు, ముగ్గురు కానిస్టేబుళ్ల బలవన్మరణం

### ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం: డిజిపి జితేందర్



మీడియాతో మాట్లాడుతున్న డిజిపి జితేందర్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో మరోసారి పోలీసుల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. నెల రోజుల వ్యవధిలో ఇద్దరు యువ ఎస్ఐలతోపాటు మహిళా కానిస్టేబుల్ సహా ముగ్గురు కానిస్టేబుళ్లు బలవన్మరణాలకు పాల్పడిన వైనం సంచలనం రేపుతోంది. వీరంతా వేర్వేరు కారణాలతో ఆత్మహత్య చేసుకున్నా దీనికి పోలీసు శాఖ బాధ్యత వహించాల్సి వస్తుండడం గమనార్హం. కాగా పోలీసుల ఆత్మహత్యలపై డిజిపి జితేందర్ ఆదివారం మీడియాతో మాట్లా డుతూ ఈ తరహా ఘటనలను నివారిం చేందుకు తాము చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పోలీసు శాఖలో వరుస ఆత్మహత్యలు సర్కారును ఇరుకును పెడుతు న్నాయి. అనేక కారణాల చేత తమ పైఅధికారులను, సహచరులను కాల్చిచంపడం లేదా తామే కాల్చుకుని ఆత్మహత్యలకు పాల్పడడం వంటివి తరచూ చూస్తున్నాం. రాష్ట్రాల పరిధిలోని శాంతి భద్రతలను, నేరాల నివారణను చూడాల్సిన బాధ్యత పోలీసులది. ఇంతటి పటిష్టమైన పోలీసు విభాగంలో ధీర్ఘ కాలంగా అంతర్గత సమస్యలు వెన్నాడుతున్నాయని వాదన వుంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఈ సమస్యలు కొంత ఎక్కువగానే వున్నాయని ఆరోపణ లున్నాయి. ఐదేళ్ల క్రితం రాష్ట్ర పోలీసు శాఖలో ఎస్ఐల వరుస ఆత్మహత్యలు కలకలం రేపాయి. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలో రంగారెడ్డి జిల్లా యాలాల పోలీసు స్టేషన్‌కు చెందిన రమేష్ అనే ఓ యువ ఎస్ఐ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాండూరు ప్రాంతంలోని నదీతీర ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలించడాన్ని అడ్డుకున్నందుకు ఒక మంత్రి ఆ ఎస్ఐను పలుమార్లు వేధించాడని, ఇందుకోసమే ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డాడని వార్తలు వచ్చాయి. దీని తరువాత నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు ఎస్ఐలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిద్దరి ఆత్మహత్యలకు పై అధికారుల వేధింపులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు కారణమని విమర్శలు వచ్చాయి. ఈ రెండు ఘటనల అనంతరం 2016లో కుకునూరుపల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా వున్న మాజీ సైనికుడు రామకృష్ణా రెడ్డిపై అధికారుల వేధింపులు తాళలేక తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనపై అధికారులు మామూళ్ల కోసం నిరంతం వేధించే వారని ఆత్మహత్యకు ముందు ఆయన ఒక లేఖను రాయడం కలకలం రేపింది. రాష్ట్రంలో గడచిన ఏడేళ్ల వ్యవధిలో ఇటీవల జరిగిన రెండు ఘటనలను కలుపుకుని ఎనిమిది మంది యువ ఎస్ఐలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఎస్ఐల ఆత్మహత్యతో పాటు కిందిస్థాయి సిబ్బంది ఆత్మహత్యలు కూడా ఎక్కువగా వుండడం గమనార్హం. మెదక్ జిల్లాలో ఆదివారం ఒక రోజులోనే ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడగా అంతకు ముందు కామారెడ్డిలో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుంది.

**ఎందుకిలా జరుగుతోంది? ఆత్మహత్యలను నిలువరించలేమా?**

ఇదిలా వుండగా పోలీసు శాఖలో వరుస ఆత్మహత్యల ఘటనలు ఓవైపు కలకలం రేకెత్తిస్తుండగా మరోవైపు వీటిని నిలువరించేందుకు సర్కారు తరపున ఆచరణాత్మక ప్రయత్నాలు జరగడం లేదని విశ్రాంత పోలీసు అధికారులు, మానసిక నిపుణులు అంటున్నారు. పోలీసు శాఖలో ఎస్ఐలుగా, కానిస్టేబుళ్లుగా చేరుతున్న వారికి దిశానిర్ధేశం చేస్తున్న వారు కరువవుతుండడంతో చాలామంది తెలిసీ తెలియక తప్పులు చేయడం, ఆవేశంతో దూకుడుగా వ్యవహరించడం వల్ల లేని పోని సమస్యల్లో చిక్కుకుంటూ కొన్నిసార్లు ప్రాణాలు తీసుకుంటున్నారని విశ్రాంత పోలీసు అధికారులు, మానసిక నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో దిశా నిర్దేశం చేయాల్సిన పై అధికారుల్లో అనేక మంది మామూళ్ల కోసం ఒత్తిళ్లు చేస్తుండడం వీరిపాలిట శాపంగా మారుతోందనే వాదన వుంది. పోలీసుల ఆత్మహత్యలపై డిజిపి జితేందర్ మీడియాతో మాట్లాడుతూ అనేక కారణాల వల్ల ఈ తరహా దురదృష్టఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. పోలీసుల్లో ఆత్మహత్యలను నివారించేందుకు నిపుణులైన వారిచేత కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నామన్నారు.

# తగ్గిన ఖజానా ఆదాయం

### ఎనిమిది నెలల్లో రూ.1,11,141.37 కోట్ల రాబడి

### గత యేడాది కన్నా రూ.7,841.33 తక్కువ

### అడ్వాన్స్‌లు, ఓవర్ డ్రాఫ్ట్‌లపైనే ఆధారం

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు చేరే ఆదాయం తగ్గుతోంది. గతంతో పోల్చితే ఒక రాష్ట్ర ఆదాయం ఏటికేడు వృద్ధి చెందాల్సి ఉండగా, ఈ ఏడాది వెనుకబడింది. నిరుటితో పోల్చితే ఈ ఎనిమిది నెలల్లో తెలంగాణ ఆదాయం భారీగా తగ్గిపోయింది. నంబరు నెలాఖరు నాటికి 8 నెలల్లో రాష్ట్ర ఖజానాకు చేసిన ఆదాయం నిరుడు ఇదే కాలానికి వచ్చిన దానికంటే రూ.7,841.33 కోట్లు కోత పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ నాటికి ఖజానాకు రూ.1,11,141.37 కోట్లు రాగా, ఈ సారి రూ.7,841.33 కోట్లు తగ్గుదల నమోదైంది. ఈ లెక్కన నిరుడు కన్నా 7.05 శాతం తగ్గుదల నమోదైంది.

ఐదేండ్ల తర్వాత తొలిసారి రాష్ట్ర ఆదాయంలో తగ్గుదల చోటు చేసుకుంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్‌లో రూ.2,21,242 కోట్లుగా పేర్కొనగా, ఈ ఏడాది ఏప్రిల్ నుండి నవంబరు నెలాఖరు వరకూ ఆదాయ లక్ష్యం రూ.1,03,300 కోట్లు కాగా, ఎనిమిది నెలల్లో వచ్చింది 46.69 శాతంగా ఉంది. నిరుటితో పోల్చితే నవంబర్ నాటికి 2023-24లో వచ్చిన ఆదాయం రూ.1,11,141.37 కోట్లు కాగా, ఈ 2024-25లో వచ్చిన ఆదాయం రూ.1,03,300.04 కోట్లుగా రికార్డయింది. ఇక ప్రస్తుత 2024-25 అర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబరు నెలాఖరు వరకూ అంచనా 39.41 శాతం చొప్పున రూ.1.08 లక్షల కోట్లు మాత్రమే ఖజానాకు అదాయం చేరింది. ప్రధానంగా పన్నుల ద్వారా ఈ కాలానికి కనీసం రూ.82 వేల కోట్ల మేర రెవెన్యూ రావాల్సి ఉండగా, రూ.69 వేల కోట్టే సమకూరాయి. ఈ లెక్కన అంచనాల కంటే రూ.13 వేల కోట్లు పన్నుల అదాయం తగ్గింది. ఇక పన్నేతర అదాయంలో బడ్జెట్ అంచనాల్లో 11.65 శాతం రూ.4,101 కోట్లు మాత్రమే వచ్చాయి. అలాగే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా కేంద్రం నుండి రూ.21 వేల కోట్లకు గాను రూ.2,447 కోట్లు వచ్చాయి. ఇక ఖర్చులకు సంబంధించి ఈ కాలానికి రూ.1.01 కోట్లు ఖర్చు చేసింది.

ఇందులో రెవెన్యూ పద్దు కింద రూ.41,802 కోట్ల రూపాయలు, తెచ్చిన అప్పుల కిస్తీలు, వడ్డీ నిమిత్తం రూ.13,187 కోట్లు, ఉద్యోగుల వేతనాలకు రూ.21,279 కోట్లు, పింఛన్ల కోసం రూ.8,560 కోట్లు, విద్యుత్, ఉచిత బస్ తదితర సబ్సిడీల నిమిత్తం రూ.6,376 కోట్ల వ్యయం చేసింది.

ఫలితంగా కొత్త, పాత పథకాలకు నిధు సమస్య తలెత్తింది. దీంతో వివిధ అవసరాలను తీర్చడానికి రిజర్వ్ బ్యాంక్ అందించే ఆర్థిక సహకారంపై ఆధారపడింది. ప్రత్యేక డ్రాయింగ్ సౌకర్యం, అడ్వాన్స్‌లు, ఓవర్ డ్రాఫ్ట్ తదితర వాటిని వినియోగించుకుంటోంది.

# మానవస్పృహ, సమతుల్య విధానం అవసరం

### కన్హా శాంతివనాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### మొక్కల పెంపకం, విద్యావిధానాలపై ప్రశంస

### కన్హా శాంతివనం నైపుణ్యతను గురుకులాల్లో అందించాలి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న స్థానిక ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజాజీవనాన్ని మెరుగుపరిచే విధానంలో నిస్వార్థంగా కృషి చేస్తూ సమాజం ప్రేరణ పొందే మానవ స్పృహను పెంచుతూ సమతుల్య విధానం ద్వారా భూతల స్వర్గాన్ని తలపించే రీతిలో కన్హా శాంతివనం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం కన్హా శాంతివనం గ్రామంలో రామచంద్ర మిషన్ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మిషన్ నిర్వాహకులు, తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కన్హా శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకొని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి నైపుణ్యతను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి ముఖ్యమంత్రి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి నైపుణ్యత ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలలో అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్‌ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతివనం నిర్వాహకులు ముఖ్యమంత్రికి వివరించారు. శాంతివనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్టును సీఎం సందర్శించారు. ఆ తర్వాత మెడిటేషన్ సెంటర్ వద్ద గాలి బుడగ మొక్కను నాటి మెడిటేషన్ హాల్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ సుస్థిరత, అటవీ పెంపకం, మహిళ సాధికారత, విద్యా రంగాలలో హార్ట్‌ఫుల్‌నెస్ చేస్తున్న మంచి పని ఎంతో ప్రశంసనీయమని రామచంద్ర మిషన్ అధినేత దాజీని కొనియాడారు. జీవితాలను మెరుగుపర్చుకోవడంలో కొత్త శిఖరాలను నడిపించిన దాజీ యొక్క దార్శనికత, నిశిత మార్గదర్శకత్వాన్ని సీఎం అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం ఏ విధంగా ఉత్తమమైన కార్యక్రమాలను విస్తరించాలో వాటిపై చర్చించడం జరిగిందన్నారు. హార్ట్ ఫుల్‌నెస్ సెంటర్ కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ప్రపంచ ప్రమాణాలను కన్హా శాంతివనం నెలకొల్పిందన్నారు. ముఖ్యంగా అడవుల పెంపకం, సుస్థిరత విద్య ఎంతో గొప్ప అంశాలని కొనియాడారు. హార్ట్ ఫెల్‌నెస్, శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు దాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిషన్‌ను సందర్శించడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రకటించారు. నిస్వార్థంగా సమాజం కోసం తాము ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రభుత్వ మద్దతు ఎంతో కీలకమని అన్నారు. 1945లో భారతదేశంలో శాంతి, ఆనందం, జ్ఞానాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో శ్రీ రామచంద్ర మిషన్ ఆవిర్భవించిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, సంస్కృతులు, మత విశ్వాసాలు, పరిస్థితులకు తగిన విధంగా హార్ట్ ఫుల్‌నెస్ అభ్యాసాలు కొనసాగుతాయని అన్నారు. అంతర్గత ప్రశాంతత, నిశ్చలత, కరుణ, ధైర్యం, ఆలోచన స్పష్టతను మిషన్ ద్వారా రూపొందించబడిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్ష మంది నిపుణులు, కార్పోరేషన్లు, ప్రభుత్వేతర సంస్థలు ధ్యానం చేస్తున్నాయని అన్నారు. 160 దేశాలలో వేలాది మంది చేత సంస్థ గుర్తించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు శంకర్, కాలె యాదయ్య, తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి కృతజ్ఞతలు

### రూ.7,104 కోట్ల రీజినల్ రింగ్‌రోడ్ టెండర్‌తో

# మారనున్న తెలంగాణ భవిష్యత్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రీజినల్‌రింగ్‌రోడ్‌తో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడే కాకుండా వేగంగా అభివృద్ది చెందడానికి ఉపయోగపడుతుందని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 'ఎక్స్' వేదికపై రూ.7,104కోట్లు విలువగల ఆర్ఆర్ఆర్ టెండర్ విలువతో రవాణా వ్యవస్థ అభివృద్ధికి తోడ్పాటు నిస్తుందని త్వరగా రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టడానికి వీలవుతుందని వివరిస్తూ ఈ ప్రాజెక్టును స్పీడ్ చేయడానికి తోడ్పాటు అందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయం,పారిశ్రామిక రంగం ఇతర అనుషంగక పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ ప్రాజెక్టు ఉత్ప్రేరకంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదిఇలా ఉంటే మంత్రి కోమటిరెడ్డికి ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోన్‌చేసి అభినందించారు. కొమటిరెడ్డి వెంకటరెడ్డి గత ఐదేళ్ళుగా ఎంపిగా ప్రస్తుతం ఆర్అండ్‌బి మంత్రిగా చేసిన కృషి కారణంగానే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభమైందని ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు.

ట్రిపుల్ ఆర్ వడివడిగా నిర్మాణం జరగబోతుందంటే మీ కృషి, మీ సహకారం, మీ సలహాతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని ముఖ్యమంత్రికి మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు మీ అనితరసాధ్యమైన సహకారంతోనే సంవత్సరంలో సాధ్యమైందని తెలిపిన మంత్రికొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు మంజూరీ చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి, మంత్రి కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల షోకాజ్‌కు జవాబిచ్చిన సంధ్య థియేటర్

### డిసెంబరు 4, 5 తేదీల్లో థియేటర్ మైత్రీ మూవీస్ అధీనంలో ఉంది..

### మహిళ మృతి వంటి ఘటన మునుపెన్నడూ జరగలేదని వివరణ



సంధ్య థియేటర్ (ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 29, ప్రభాతవార్త:** పుష్ప2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై ఎట్టకేలకు థియేటర్ యాజమాన్యం ఆదివారం స్పందించింది. చిక్కడపల్లి పోలీసులు జారీ చేసిన షోకాజ్ నోటీసులకు రిప్లై ఇచ్చింది. 6 పేజీల లేఖను న్యాయవాదుల ద్వారా పోలీసులకు పంపించింది. తమ థియేటర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని ఆ లేఖలో స్పష్టం చేసింది. 45 ఏళ్లుగా థియేటర్ నిర్వహిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇటువంటి ఘటన చోటుచేసుకోలేదని వెల్లడించింది. డిసెంబరు 4వ తేదీ రాత్రి పుష్ప2 ప్రీమియర్ షో ప్రదర్శిస్తున్న సమయంలో థియేటర్ లో 80 మంది సిబ్బంది విధుల్లో ఉన్నారని తెలిపింది. డిసెంబరు 4, 5 తేదీల్లో సంధ్య థియేటర్ ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఎంగేజ్ చేసుకుందని వివరించింది. గతంలో అనేక సినిమాల విడుదల సమయంలో ఆయా చిత్రాల హీరోలు తమ థియేటర్ కు వచ్చారని వెల్లడించింది. థియేటర్ కు వచ్చే వారి కోసం కార్లు, బైక్ లకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కూడా ఉందని తెలిపింది. ఈ మేరకు పోలీసులకు ఆరు పేజీల లేఖతో సంధ్య థియేటర్ మేనేజ్ మెంట్ సమాధానమిచ్చింది. కాగా పోలీసులు జారీ చేసిన నోటీసులలో ప్రధానంగా కొన్ని అంశాలున్నాయి. సంధ్య 70ఎంఎం, సంధ్య 35ఎంఎం థియేటర్లు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి, సాధారణ ప్రధాన ప్రవేశం నిష్క్రమణ ఉన్నాయి. రెండు థియేటర్లలో కలిపి దాదాపు 2520 మంది సీటింగ్ కెపాసిటీ ఉంది. సినిమా చూడటానికి వచ్చే ప్రజలకు దారి చూపడానికి ఎంట్రీ, ఎగ్జిట్‌ని ప్రదర్శించే సరైన సైన్ బోర్డులు లేవు.ముందస్తు అనుమతి లేకుండా చట్టవిరుద్ధంగా థియేటర్ వెలుపల పెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అభిమానుల గుమిగూడడాన్ని యాజమాన్యం ప్రోత్స హించింది. థియేటర్ అవస్థాపన సంతృప్తికరంగా లేదు, దిగువ బాల్కనీ ఎంట్రీ గ్రిల్ గేట్ ప్రజల ప్రవాహానికి తగినట్లుగా ఆస్తిని కలిగి లేదు రద్దీ కారణంగా దెబ్బతిన్నది. నటుడు 'అల్లు అర్జున్' థియేటర్‌కి రావడం గురించి స్థానిక పోలీసులకు తెలియజేయడంలో థియేటర్ యాజమాన్యం విఫలమైంది. వారు కూడా ఎలాంటి ఎంట్రీ ప్లాన్ చేయలేదు. భద్రతా సిబ్బంది కదలిక కోసం ఉద్దేశించిన సీట్ల మధ్య ఉచిత మార్గాన్ని బ్లాక్ చేశారు. ప్రవేశం వద్ద ఒక డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్(డిఎఫ్ఎంఎ) మాత్రమే ఉంది, మహిళలను పరీక్షి ంచడానికి లేడీ కర్టెన్ లేదు. అలాగే ఇన్‌కమింగ్ పబ్లిక్ డిఎఫ్ఎంఏ గుండా వెళుతుందని నిర్ధారించబడలేదు. అనుమతించిన టిక్కెట్లు, అనధికార ప్రవేశం మరియు థియేటర్ లోపల రద్దీని తనిఖీ చేయడానికి సరైన వ్యవస్థ లేదు, నిర్వాహకులకు సందర్శకులకు సరైన పార్కింగ్ లేదు. ప్రధాన ద్వారాల వద్ద గుంపును నిర్వహించేందుకు యాజమాన్యం సరైన భద్రతను ఏర్పాటు చేయకపోవడంతో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నెల 17న థియేటర్ లైసెన్సు ఎందుకు రద్దు చేయకూడదో తెల పాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. పోలీసులు జారీ చేసిన పోటీసులకు పర్యవసానంగా థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం థియేటర్ యాజమాన్యం తిరిగి రాసిన లేఖ అనంతరం పోలీసులు ఏవిధంగా చర్యలకు ఉపక్రమిస్తారో చూడాలి.

## శ్రీవారి భక్తులకు అంకిత భావసేవలు

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి

**తిరుపతి,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశం లోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు శ్రీవారి భక్తులకు కూడా అంకి తభావ సేవలందిస్తోందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివా సులుశెట్టి తెలిపారు. ఇక్కడ టిటిడి డిపా జిట్లు కూడా ఎస్‌బి ఐలో ఉండటం సంతోషకర మన్నా రు. భక్తుల సేవలోనూ ఎస్‌బిఐ తరిస్తోం దని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి కుటుంబం ఆదివారం ఉద యం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అది కారులుస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.




**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు**
**(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)**

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి **"బ్లూ ఇండియా పార్టీ"** అధ్యక్షులు శ్రీ బొంగు ప్రసాద్ గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానికానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ బొంగు ప్రసాద్, అధ్యక్షులు (2) శ్రీ కమ్మెట భూపాల్, ప్రధాన కార్యదర్శి (3) శ్రీ వడ్ల మాధవాచారి గారు, కోశాధికారి మరియు పార్టీ ప్రధాన కార్యాలయము డోర్ నెం: 2-8, బాచుపల్లి గ్రామం & మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500 090. సదరు పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, మొదటి అంతస్తు, డిటిసిపి భవనము, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్-500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజులలోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు **"బ్లూ ఇండియా పార్టీ"** ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేసే ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

తేది : 30-12-2024 సం/- అధ్యక్షులు : బ్లూ ఇండియా పార్టీ

